మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ఉప ఎన్నిక పకడ్బందీగా నిర్వహించాలి

◆ ఈసీ మార్గదర్శకాల ప్రకారం నడుచుకోవాలి
◆ బ్యాలెట్ ఎన్నిక విధానంపై పూర్తి అవగాహన అవసరం
◆ ఉప ఎన్నిక రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రవినాయక్
◆ ఐడిఓసిలో పిఓ, ఏపిఓలకు జిల్లా స్థాయి శిక్షణ



హాజరైన అధికారులు, పిఓ, ఏపిఓలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి23 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులు (పిఓ), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఎపిఓ)లు ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాల మేరకు విధులు నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. శని వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఈనెల 28న జరగనున్న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసనమండలి ఉప ఎన్నిక నిర్వహణకు నియమించిన పిఓలు, ఎపిఓలకు జిల్లా స్థాయిలో శిక్షణా కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఓ,ఏపిఓలు ఎన్నికల నియమ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక విజయవంతంగా నిర్వహించాలని కోరారు. పోలింగ్ సందర్భంగా నిర్వహించనున్న అన్ని విషయాలపై శిక్షణ ద్వారా తెలుసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఈవిఎంల ద్వారా కాకుండా ప్రాధాన్యతఓటింగ్ బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహి స్తున్నందున పిఓ, ఎపిఓలు బ్యాలెట్ బాక్సులు ఓపెన్ చేయ డం, మూసివేయడం, సీలింగ్ చేసే పద్ధతిని గురించి తెలుసు కోవాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ ఎలామడతపెట్టాలి, సంత కం, ఎక్కడ, ఎలా పెట్టాలనే అంశాలపై జాగ్రత్త వహించాల న్నారు. పోలింగ్ రోజు బాధ్యతగా ఎక్కడ లోపాలు లేకుండా బాధ్యతలు నిర్వర్తించాలని అన్నారు పోలింగ్ డే రోజు పోలింగ్ కేంద్రం లోపలికి ఒకేసారి ఎక్కువ మందిని అనుమతించకుండా నలుగురు ఓటర్లను మాత్రమే లోపలికి పంపించాలన్నారు. బ్యాలెట్ బాక్సు లోపల నియోజకర్గం, పోలింగ్ స్టేషన్, పోలింగ్ తేది వివరాలను కలిగి ఉన్న చిరునామా ట్యాగ్‌ను ఉంచడంతో పాటు ఒక లేబుల్‌ను, బ్యాలెట్ బాక్స్ వివరాలు, బ్యాలెట్‌పెట్టె క్రమసంఖ్య వంటి విషయంలో చాలా జాగ్రత్త వహించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సు ఖాళీగా ఉందని అభ్యర్థులకు వారి ఏజెంట్లకు చూపించిన తర్వాత పోలింగ్ కోసం బ్యాలెట్ పెట్టెను సిద్ధం చేయడంఅభ్యర్థులు, ఏజెంట్లు సమక్షంలో బ్యాలెట్ పెట్టెను పోలింగ్ స్టేషన్‌లో ఏర్పాటు చేయాలన్నారు. ఓటరు ఎపిక్ కార్డు లేదా స్థానిక సంస్థల గుర్తింపు కార్డు, ఎన్నికల కమిషన్ నిర్దే శించిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించిన అనుమతించాలని, పోలింగ్ బూత్‌ఏజెంట్ ఆ నియోజకవర్గం లోని ఓటరు అయి ఉండాలని, పిఓలు, ఎపిఓలు శిక్షణ తరగ తులను సద్వినియోగం చేసుకుని ఉపఎన్నికను సమర్థవంతం గా నిర్వహించాలని ఆయన సూచించారు. మాస్టర్ ట్రైనర్ పరమేశ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వారికి శిక్షణ నిర్వహించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అద నపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, వనపర్తి జిల్లా రెవెన్యూ అద నపు కలెక్టర్ ఎం.నగేష్, నారాయణపేట, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, మహబూబ్‌నగర్ డిఆర్ఓ, కె.వి.వి. రవికుమార్, ఆర్డీఓ నవీన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంఖ్యా బలం వర్సెస్ అధికారం బలం

● నేనే గెలుస్తా అంటూ నవీన్‌రెడ్డి ధీమా..
● బీఆర్ఎస్‌పై వ్యతిరేఖత, అధికార బలం తమకే ఉందటున్న మన్నె జీవన్‌రెడ్డి
● పోటాపోటీగా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోరు
● క్యాంప్‌లకు తరలిన కౌన్సిలర్లు..
● గోవాలో ఎంజాయ్ చేస్తున్న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు..
● గెలుపోటములపై ఊహాగానాలు..చర్చలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 23, ప్రభాతవార్త :** ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోరు రసవత్తరంగా సాగుతున్నది. ఇప్పటికే బీఆర్ఎస్,





కాంగ్రెస్ తమ ఓటర్లను క్యాంప్‌లకు తరలించారు. అయితే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి అధికార బలం, బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి సంఖ్యా బలంతో గెలుపుపై ధీమాగా ఉన్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఎవరికి లెక్క వారికి ఇప్పటికే ముట్టజెప్పి నట్లు తెలుస్తున్నది. కొన్ని మున్సిపాలిటీలు ఏకంగా గుండు గుత్తగా తీర్మానం చేసుకున్నట్లు సమాచారం. ఈనాలుగు రోజులు క్యాంపుల్లో ఎంజాయ్ చేస్తూ 28న పోలింగ్‌కు హాజరుకానున్నారు. ఏప్రిల్ 2న అభ్యర్థుల భవితవ్యం తేలనున్నది.

**హస్తంలో చేరికల జోరు..**

రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ ఉండడం, ఉమ్మడి జిల్లాలోన 12అసెంబ్లీ స్థానాల్లోనూ గెలుపొందడంతో హస్తం గూటికి చేరికల జోరు కొనసాగుతున్నది. ఇప్పటికే ఐదుగురు జెడ్పీ ఛైర్మన్లకు నాగర్‌కర్నూల్ మినహా, నలుగురు జెడ్పీ ఛైర్మన్లు కాంగ్రెస్ తీర్థం పుచుకున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో నిత్యం చేరికల పరంపర కొనసాగుతున్నది. సీఎం సొంత జిల్లా కావడం స్వయంగా రేవంత్‌రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా మన్నె జీవన్‌రెడ్డికి టికెట్ కేటాయిం చడంతో ఆయన గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గద్వాల జిల్లాలో బీఆర్ఎస్ బలంగా ఉందని, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అక్కడ ఫోకస్ పెంచారు. ఇందులో భాగంగా రెండు రోజుల కిందట మున్సిపల్ ఛైర్మన్‌తోపాటు 16మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇదే క్రమంలో అలంపూర్ నుంచి పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని స్థానిక కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. అయితే బీఆర్ఎస్‌పై కొందరి కౌన్సిలర్లతో ఉన్న వ్యతిరేఖతను కాంగ్రెస్ నాయకులు అందిపుచ్చుకుంటున్నారు. గత పరిస్థితులను వివరిస్తూ తమకు అనుకూలంగా మల్చుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో 1439మంది ఎమ్మెల్సీ ఓటర్లు (14 ఎమ్మెల్యేలు, 2ఎంపీలు, 3ఎమ్మెల్సీలు, 888ఎంపీటీసీలు, 83జెడ్పీటీసులు, 449మంది కౌన్సిలర్లు కలిపి) ఉండగా 900కు పైగా సంఖ్యా బలం తమకే ఉందంటూ బీఆర్ఎస్ నాయకులు ధీమాగా ఉన్నారు. అయితే ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో కాంగ్రెస్ డోర్లు తెరువడంతో చేరికల జోరు కొనసా గుతుండగా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో గెలుపోటములపై ఉత్కంఠ నెలకొన్నది.

## క్షయ వ్యాధి నివారణకు అవగాహనే ముఖ్యం

**- నాగర్‌కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్**



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 23 ప్రభాతవార్త:** మార్చి 24న ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా నేడు ప్రపంచ టీబీ నియంత్రణా కార్యక్రమంపై జిల్లా కలెక్టరేట్‌లోని సమీకృత కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2025 నాటికి మన దేశాన్ని క్షయ రహిత దేశంగా మార్చడానికి లక్ష్యంగా పెట్టుకున్నదని, మన ప్రాంతంలో క్షయ లక్షణాలు ఎవరికైన ఉంటే వారికి ప్రభుత్వా సుపత్రికి పంపించాలని సూచించారు. క్షయ వ్యాధికి అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో ఉచిత పరీక్షలు, నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నాయని, సరైన అవగాహన కలిగి ఉండటంద్వారా మాత్రమే క్షయనునియంత్రించడం వీలవుతుందన్నారు. లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులు సిబ్బందిబాధ్యత తీసుకుంటేనే క్షయ నియంత్రణ సాధ్యమ వుతుందని, జిల్లాలోని సాధారణ ప్రజలకు క్షయవ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్ర మంలో పాల్గొన్న లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులకు ప్రపంచ క్షయ నియంత్రణకు తీసుకో వాల్సిన జాగ్రత్తలను ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ రవికుమార్ వివరించారు. 2 వారాలకు మించి ఎండ తెరపి లేని దగ్గు, సాయంత్రం వేళ జ్వరం రావడం, చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం, తేమడలో రక్తం పడటం, బరువు తగ్గిపోవడం, చాతిలో నొప్పి లాంటివి ప్రధానమైన లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తేమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

**ఏ ఒక్కరూ కూడా పోషకాహర లోపంతో బాధపడవద్దు : జిల్లా అడిషనల్ కలెక్టర్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 23, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మార్చి 9 నుంచి 23 వరకు నిర్వహించిన పోషణ పక్షం 2024 ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ హాజర య్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్కరు కూడా పోషకాహర లోపంతో బాధపడవద్దని, అందుకు జిల్లా అధికారులంతా కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. రాష్ట్రీయ పోషణ్ పక్వాడ 2024లో మన జిల్లాను గ్రీన్ జోన్‌లో ఉండేలా అధికారులంతా కలిసి పనిచేయాలన్నారు. మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్దుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి కె.రాజేశ్వరి మాట్లా డుతూ పోషణ పక్షం 2024 మార్చి 9 నుంచి 23 వరకు నిర్వహించామని, ఇందులో భాగంగా బాల్య ఆరంభవిద్య కొరకు ఫ్రంట్‌లైన్ కార్యకర్తలను నిమగ్నం చేసినట్లు, తల్లి దండ్రులను భాగస్వామ్యం చేస్తూ బాల్య ఆరంభ విద్యపై దృష్టి కేంద్రీకరించి గృహాలను సందర్శించినట్లు, ఆట ఆధారిత అభ్యసనాన్ని ప్రోత్సహిస్తున్నామని, ఆటల ద్వారా పోష కాహర ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన, సంప్రదాయ, ప్రాంతీయ, స్థానిక ఆహర పద్ధతులను మరియు పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు కల్పించడంతో పాటు రక్తహీనత తగ్గించడానికి చిరుధన్యాలతో తయారు చేసిన సంప్రదాయ వంటకాలపై అవ గాహన కల్పించామన్నారు. అధికారులందరు పోషణ లోపం ఏ ఊరిలోను కనిపిం చకుండా ఉండటానికి నా వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో డీపీఓ కృష్ణ, డీఐఓ రవికుమార్, డీఆర్ఈఓ ఏపీడీ లక్ష్మీనారాయణ, పోషణ్ అభియాన్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ విజ్ఞాన్, జిల్లా అధికారులు, సీడీపీఓలు మరియు సూపర్‌వైజర్స్ ఉన్నారు.

## పాలమూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..

**- మీరు వేసే ఓటు దేశం కోసం..మోడీ కోసం..**
**- ఎంవీఎస్ కళాశాల మైదానం ఏర్పాటులో మా మామగారి సహకారం**
**- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ అభ్యర్థి డీకే అరుణ**
**- మార్నింగ్ వాక్ విత్ వాకర్స్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 23, ప్రభాతవార్త:** పాలమూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్‌పల్లి వద్ద ఎంవీఎస్ కళాశాల మైదానంలో ఉద యం వాకర్స్‌తో మాట్లాడారు. అందరినీ ఆప్యాయంగా పలుకరించారు. యోగా సాధకు లతోనూ మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానికులు నాయకులతో కలిసి వాకింగ్ చేశారు. పాలమూరులో బీజేపీకి ఎందుకు ఓటు వేయాలో అందరికీ క్షుణ్ణంగా వివరించారు. తాము ఓటు వేయడమే కాకుండా గ్రామాల్లో పెద్ద ఎత్తున పర్యటించి ఓటు వేసేలా పథకాలను వివరించాలని సూచించారు. తన రాజకీయ ప్రస్థానంలో పాలమూరు ఏం చేశానో చూసి గమనించి ఆదరించాలని కోరారు. పాలమూరులో వాకర్స్, యోగా సాధనకోసం షెడ్డు కావాలని కోరగా వెంటనే స్పందించి ఏర్పాటుచేస్తానని హామీ ఇచ్చారు. పాలమూరు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఇక్కడి ప్రజలు తనను ఆదరిస్తారని నమ్మకం ఉందన్నారను. మోడీ గత పదేండ్లలో దేశంలో ప్రవేశపెట్టిన పథకాలను గమనించాలని, ప్రపంచ దేశాల్లో ఆర్థికరంగంలో 11వ స్థానంలో ఉన్న భారత దేశాన్ని నేడు 5వస్థానానికి తీసుకొచ్చిన ఘనత మోడీకి దక్కుతుందన్నారు. నేడు ప్రపంచ దేశాలే ఆయన ముందు మోకరిల్లుతున్నాయని, కొవిడ్ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు మహమ్మారి నుంచి దేశం యావత్తును బయట పడేశాయన్నారు. 2047వరకు దేశాన్ని నెంబర్ స్థానంలో నిలబెట్టడమే అత్యున్నత లక్ష్యంతో మోడీ ముందుకుసాగుతున్నారని పేర్కొన్నారు. తనకు పూర్తి సహకారం అందించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, యువ జన విభాగం అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఏ అంజయ్య, నవీన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వట్టెం శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**బిజినేపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:** వట్టెం శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం యాగశాల ద్వారతోరణ ధ్వజకుంభారాధన, వైనతేయ ప్రతిష్టా బాలభోగ నివేదన, పూర్ణాహుతి, ధ్వజారోహణం బలి ప్రధానం నిర్వహించారు. స్థానార్చకులు శ్రీ మధ్వాదుల సముద్రాల శ్రీమన్నారాయణ చార్యులు, ప్రధానార్చకులు శ్రీప్రసాద చార్యుల ఆధ్వర్యంలో అర్చక బృందం వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన సంతానార్త దంపతులకు విశేష గరుడప్రసాద వితరణ జరిగింది. రాజభోగ నివేదన, శాత్తుమొఖై, తీర్థప్రసాద గోష్టి, సాయమారాధన, చతుస్థానార్చన, భేరితాడనం, దేవతాహ్వానం, హోమం, బలిప్రదానం, శాత్తుమొట్టై, తీర్థప్రసాద గోష్ఠి నిర్వహిం చారు. కార్యక్రమంలో ఛైర్మన్ అనంత నరసింహారెడ్డి, వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాప్‌రెడ్డి, కొర్త చంద్రారెడ్డి, గుబ్బ సత్యనారాయణ, బండారు రాజశేఖర్, వడ్ల భాస్కరాచారి, చింతకింది శ్రీనివాసులు, నరసింహాచార్యులు, తివారీ, విజయ్, రామకృష్ణ, రామ్‌తేజ, వెంకటేష్ పాల్గొన్నారు.



గరుడ ప్రసాదాన్ని అందజేస్తున్న అర్చకులు

# మీది అవకాశవాద రాజకీయం

● నాది పార్టీ కోసం, విలువల రాజకీయం
● నన్ను ఎమ్మెల్యేగా గెలిపించింది కల్వకుర్తి ప్రజలు..
● స్థానికురాలిని అని చెప్పుకునే మీరు ధన్వాడకు నారాయణపేటకు చేసిందేమిటి?
● మీడియా సమావేశంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు

**మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చల్లా వంశీచంద్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 23 ప్రభాతవార్త:** తనకు మహిళలంటే అత్యంత గౌరవమని, రాజకీయాల్లోకి వ్యక్తిగత జీవితం తీసుకురావడం ఎంతమాత్రం ఇష్టం ఉండదని, తనను ఎమ్మెల్యే చేసింది డికె అరుణనే అని వ్యాఖ్యానించడంపై ఖండిస్తున్నట్లు సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీ చంద్‌రెడ్డి చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలోఆయన మాట్లాడారు. తనకు కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇచ్చింది రాహుల్‌గాంధీ, గెలిపించింది కాంగ్రెస్ కార్యకర్తలు, గెలిపించుకుంది కల్వకుర్తి ప్రజానీకమని కానీ తానే గెలిపించానని చెప్పుకోవడం సరికాదన్నారు. 2009, 2014లో ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సభ్యునిగా తాను సిఫార్సు చేస్తేనే డికె అరుణకు టికెట్ వచ్చిన విషయం ఆమె మర్చిపోయారని ఎద్దేవా చేశారు. గద్వాలలో వారి కుటుంబ ప్రయోజనాల కోసం అల్లున్ని ఎమ్మెల్యే చేయడానికి ఒక బిసి బిడ్డను బలి పశువును చేశారని ఆరోపించారు. మక్తల్ భాజపా అభ్యర్థిని కాదని ఆమె తమ్ముడికి అనుకూలంగా వ్యవహరించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 2014లో తన ఓటమికి డికె అరుణ శతవిధాలుగా ప్రయత్నం చేసినా ఆ కుట్రలన్నింటిని ఛేదించి కల్వకుర్తి ప్రజల ఆశీర్వాంతో విజయం సాధించానని చెప్పారు. డికె అరుణ కాంగ్రెస్‌లోకి రాక మునుపే తాను కాంగ్రెస్ పార్టీలో అప్పటికే సీనియర్‌ని అని, 2006లో ఏఐసిసి మెంబర్‌గా ఉంటే, మీరు 2014లో ఏఐసిసి మెంబర్ అయ్యారని గుర్తు చేశారు. డికె అరుణది పూటకో పార్టీ మారే అవకాశవాద రాజకీయమని, ఎంత కష్టం వచ్చినా, నష్టం వచ్చినా నమ్మిన సిద్దాంతం, పుట్టిన పార్టీకి కట్టుబడే విలువల రాజకీయం తనదని చెప్పారు. తనను నాన్ లోకల్ అని చెప్పే డికె అరుణ ఏ స్థానికత ప్రాతిపదికన పాన్‌గల్ నుండి జడ్పీటిసిగా పోటీ చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. తాను పక్కా లోకల్ అనీ, కల్వకుర్తి శేరి అప్పరెడ్డిపల్లిలో పుట్టిన ఉమ్మడి పాలమూరు జిల్లా బిడ్డనని పునరుద్ఘాటించారు. గుజరాత్‌కు చెందిన నరేంద్రమోడీ వారణాసినుండి, హుజూరాబాద్ వాస్తవ్యుడైన ఈటెల మల్కాజ్‌గిరి నుండి ఎలా పోటీ చేస్తారని వాళ్లంతా అక్కడ స్థానికులా అని ప్రశ్నించారు. ఈ విషయంలో డికె అరుణ నాకు బహిరంగ క్షమాపణ చెప్పాలనిడిమాండ్ చేశారు. పాలమూరులో మైన్ మాఫియా, వైన్ మాఫియా, సాండ్ మాఫియా, ల్యాండ్ మాఫియా, క్రషర్ మాఫియాలననెలకొల్పడానికి మళ్ళీ భాజపానుండి పోటీ చేయడానికి వచ్చారని విమర్శించారు. తనతల్లి ఊరు నారాయణపేట అని చెప్పుకునే మీరు ఆ ప్రాంతానికి ఏం చేశారో చెప్పాలని, నారాయణపేటకు మంజూరైన సైనిక్ స్కూల్‌ను వేరే రాష్ట్రానికి తరలిస్తే ఎందుకు అడ్డుకోలేదని, వేములరోడ్డు, మహబూబ్‌నగర్, భూత్పూర్ మధ్యన బ్రిడ్జిల నిర్మాణాలను ఎందుకు చేపట్ట లేదని ప్రశ్నించారు. ధన్వాడ బిడ్డను అని చెప్పుకునే మీరు తీలేరు నుండి కేవలం 6 కి.మీ. కాల్వ తవ్విస్తే ధన్వాడ పెద్ద చెరువుకు నీళ్లొచ్చే అవకాశం ఉన్నా మంత్రి హోదాలో ఎందుకు ఆపని చేయలేక పోయారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. నడిగడ్డ ప్రాంతపు 80వేల ఎకరాలు బీడుగా మార్చే అప్పర్‌భద్ర పెంపును డికె అరుణ ఎందుకు అడ్డుకోలేకపోయారని, కుసంస్కార రాజకీయాలు చేయడం ఇప్పటికైనా మానుకోండని హితవు పలికారు. తన వ్యాఖ్యలపై ఎవరు బహిరంగ చర్చకు వచ్చినా సిద్ధమేనన్నారు. సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్, మీడియా కన్వీనర్ బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



వెబెక్స్ సమావేశం నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి టౌన్ మార్చి 23 ప్రభాతవార్త:** వేసవి నేపథ్యంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలనిఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాల్లో గ్రామ పంచాయతీల్లో తాగునీటి సమస్యల పరిష్కారం సహ ఇతర అంశాలపై జడ్పీసీఈవో యాదయ్యతో కలిసి డీఆర్డీవో, డీపీవో శాఖలతో వెబెక్స్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. గ్రామాల్లో చేతి పంపులు, బోరుబావులకు సంబంధించి ఏవైనా మరమత్తులు చేసేది ఉంటే ఈ నెల 31వ తేదీలోగా వెంటనే పూర్తి చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రజలు తాగునీటి సమస్యల కోసం సంప్రదించేందుకు పంచాయతీ కార్యదర్శి ప్రత్యేకాధికారి, ఎంపీడీవో, ఎంపీవో, ఆర్ డబ్ల్యూఎస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫోన్ నంబర్లు ప్రతి గ్రామపంచాయతీ భవనం ముందు అంటించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోనివలు మండలాల్లో లేబర్ టర్నౌట్ (కూలీల హాజరు) తక్కువగా ఉందని, దాన్ని మెరుగు పరిచే దిశగా సిబ్బంది పని చేయాలని చెప్పారు. ఏపీవోలు ఇతర సిబ్బందితో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి లేబర్ టర్నౌట్ పెంచేవిధంగా పని చేయాలని చెప్పారు. వేసవి నేపథ్యంలో ప్రతి రోజు ఉదయం 7:30 గంటల కల్లా కూలీలు పనికి వచ్చి 11:30 గంటల కల్లా ముగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పని ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు తాగునీరు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, అదనపు డీఆర్డీవో నాగేంద్ర, డీపీవో రమణ మూర్తి, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపుకు తరలివెళ్లిన నడిగడ్డ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు

◆ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీఆర్ఎస్ నాయకులు
◆ గోవాకు వెళ్లనున్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు
◆ రంగంలోకి దిగిన సీఎం సోదరులు తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డి



**గద్వాల ప్రతినిధి మార్చి 23 ప్రభాత వార్త:** స్థానిక సంస్థల ఉప ఎన్నికలు ఈ నెల 23వ తేదిన జరగనుండడంతో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతి పక్షమైన బీఆర్ఎస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలు పరిగణిస్తున్నాడంతో స్థానిక సంస్థల ఎన్నికల వేడి పెరిగింది. కాంగ్రెస్ పార్టీ నుండి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులైన తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డిలు స్థానికసంస్థల ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు నుండి ఎంపీటీసీలు జడ్పీటీసీలు కౌన్సిలర్ల టెలిఫోన్ నెంబర్లు తీసుకోని వారిని కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తుంది. స్థానిక సంస్థలలో ఎలాగెలవాలో సీఎం రేవంత్‌రెడ్డి ఇండిపెం డెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్సీగా గెలుపొందిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్సీగా గెలుపొందిన అనుభవము ఉండడం వల్ల ఈ ఎన్నికను అతి సునాయసంగా గెలుస్తామని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అప్పుడ కూడా కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానిక సమస్యల ఓట్లు ఉన్నప్పటికి రేవంత్‌రెడ్డి అతి సునాయసంగా అందరి అంచనాలను చిత్తు చేసి గెలిచి తన సత్తా రాష్ట్ర వ్యాప్తంగా చాటారు. అప్పుడు బలమైన ముఖ్యమంత్రిగా పేరు ఉన్న డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి అంచనాలను తలకిందులు ఏసు రేవంత్‌రెడ్డి ఎమ్మెల్సీగా గెలుపొంది రికార్డు బ్రేక్ చేశారు. అప్పుడు కూడా సీఎం రేవంత్‌రెడ్డి సోదరులైన తిరు పతిరెడ్డి, కొండల్‌రెడ్డి లే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తిరిగి ఓటర్లను తమ వైపు తిప్పుకుని గెలుపొందారు. ఎంఎస్ఎన్ ఫార్మా అధినేత జీవన్‌రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పార్టీలోకి ఆహ్వానించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో నిలబెట్టడంతో సీఎం ఈ గెలుపును సీరియస్‌గా తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. అందుకోసం ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మక తీసుకుని స్వయంగా తన సోదరులను సీఎం రేవంత్‌రెడ్డి రంగంలోకి దింపినట్లు సమాచారం. ఈ ఉపఎన్నికల్లో 1439 మంది జడ్పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్ కౌన్సిలర్లు ఓటు వేయనున్నారు. అదే విధంగా ఎమ్మెల్యేలు కూడా ఎక్స్‌గ్రేషియా సభ్యులుగా ఓటు హక్కు వినియోగించుకొనున్నారు. గద్వాల తాలూకా నుండి 63 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక సంస్థల ఎంపీటీసీలు, కౌన్సిలర్‌లు, జడ్పిటిసిలు గురువార రాత్రి ప్రైవేటు బస్సుల్లోని విహారయాత్రకు తరలి వెళ్లారు. గద్వాల్ మున్సిపల్ ఛైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు 17 మంది ఇటీవల మంత్రి జూపల్లి కృష్ణారావు, జడ్పి ఛైర్మన్ సరిత తిరుపతయ్యల సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థలలో టిఆర్ఎస్ పార్టీకి జిల్లా వ్యాప్తంగాస్థానిక సంస్థలలో టిఆర్ఎస్‌పార్టీకి బలం ఉన్నప్పటికి ప్రస్తుతం రాష్ట్రంలోనికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బలాబ లాలు తారుమారయ్యాయి. ఒక ఓటుకు 6 లక్షల నుండి 10 లక్షల వరకు ఖర్చు పెడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. గద్వాల, అలంపూర్ తాలూకాలో 6 లక్షల నుండి 10 లక్షల వరకు ఓటుకు నోటు ఇస్తున్నట్లు సమాచారం. ప్రతిపక్ష బిజెపి ప్రజాప్రతినిధులు అటు కాంగ్రెస్ ఇటు బిఆర్ ఎస్ అభ్యర్థి నుండి ఓటుకు నోటు నగదు తీసుకొంటున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల దగ్గర డబ్బులు తీసుకొంటున్నరని ప్రచారం జోరుగా సాగుతుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలను ఇరు పార్టీలు తమ అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. సుమారు కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలవడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు అంటుండగా 100 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డి గెలవడం బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థి విద్యాభివృద్ధికి క్లాస్మెట్ క్లబ్ చేయూత



విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తిటౌన్, మార్చి 23, ప్రభాతవార్త:** క్లాస్మెట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాస రాఘవేందర్ సౌజన్యంతో క్లాస్మెట్ క్లబ్ డివిజన్ ఆధ్వర్యంలో డిగ్రీ చదువుతున్న పేద విద్యార్థి అరుణ్‌కుమార్ విద్యాభివృద్ధికి క్లాస్మెట్ క్లబ్ చేయూతనందించినది. శనివారం కల్వకుర్తి పట్టణంలో వాసవీమాత ఆలయంలో పేద విద్యార్థి అరుణ్‌కుమార్ విద్యాభివృద్ధికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిభ గల పేద విద్యార్థులకు క్లబ్ సహకారం ఉంటుందన్నారు. జూలూరి సత్యం రూ.5వేలు, కవిత రూ.3వేలు, జీహెచ్ఎంసీ యాదగిరి రూ.2వేలు సమకూర్చారు. ఆర్థిక సహాయానికి సహకరించినదాతలను అభినందించారు. కార్యక్రమంలో క్లాస్మెట్ క్లబ్ డివిజన్ అధ్యక్షులు బాదంరాఘవేందర్,జూలూరి సత్యం,కల్వ హరికృష్ణ,మాచిపెద్ది అశోక్,రాజేందన్, కూనకృష్ణయ్య, చిదిరే శ్రీనివాస్, దుగ్గి అశోక్ తదితరులు ఉన్నారు.

## మల్లురవికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యేలు



**కల్వకుర్తి, మార్చి 23, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా మల్లురవిని కాంగ్రెస్ పార్టీ ఇటీవల అధికారికంగా ప్రకటించింది. దీంతో శనివారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు.కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మల్లురవి ఇంటికి విచ్చేయడంతో మల్లురవితో పాటు,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు.నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పిలుపునిచ్చారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు



**కల్వకుర్తి, మార్చి 23 ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, మిర్యాలశ్రీనివాస్‌రెడ్డి,తలసానిపాండురెడ్డి, శంకర్‌నాయక్, ముత్యాలరెడ్డిలు కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని శాలువాలతో సన్మానించిపుష్పగుచ్ఛం అందించారు.అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి రైతుబంధు, పాడి రైతులకు పాల బిల్లులు సకాలంలో రావడం లేదని, అదే విధంగా పాడి రైతులకు రూ.4ల ప్రోత్సాహం త్వరగా అందే విధంగా చూడాలన కోరినట్లు తెలిపారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి సకాలంలో అన్ని అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.

## సిఎం సోదరుణ్ణి కలిసిన గట్టుతిమ్మప్ప



**గద్వాల ప్రతినిధి మార్చి 23 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి తమ్ముడు తిరుపతిరెడ్డిని, మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, గద్వాల ప్రముఖ పారిశ్రామిక వేత్త డీఆర్ శ్రీధర్‌లు శనివారం హైదరాబాద్‌లో కలిశారు. శనివారం నాడు ముఖ్యమంత్రి తమ్ముడు తిరుపతిరెడ్డి ని హైదరాబాదులోని ఆయన నివాసంలో మాజీ రాష్ట్ర కన్స్యూమర్ ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, ధరూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి డిఆర్ శ్రీధర్, డిఆర్ శ్రీహర్ష, మహమూద్ అలీ, తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డిని పూలబోకే శాలువాతో సన్మానించడం జరిగింది.

## యువ న్యాయవాదికి ఘన సన్మానం



**కొత్తకోట మార్చి 23 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన యువ న్యాయవాది మునగారి కృష్ణను మాదిగ జేఏసి వ్యవస్థాపకులు పిడమర్తి రవి శాలువతో ఘనంగా సన్మానించారు.మాదిగ జాతిలో మీలాంటి ఆణిముత్యాలు ఉన్నత స్థానంలోకి రావలని పిడమర్తి కోరారు.యువకులు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థానంలోకి రావాలని యువతకు సందేశం ఇచ్చారు. మన మహనీయులు అంబేద్కర్ మనకు ఇచ్చిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మనకు చదువే మన స్థానాన్ని నిర్ణయిస్తుందని అందుకే బాగా చదువుకొని మన జాతి గొప్పతనాన్ని చాటి చెప్పే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.యువ న్యాయవాదిగా అంచలంచలు కొనసాగుతున్న మునగారి కృష్ణను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లెపాగు ప్రశాంత్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయేజ్,మైబు,మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్,రాకేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతారాముల ఆభరణాల తయారీకి 10 గ్రాముల బంగారం సమర్పణ



**మక్తల్, మార్చి23 ప్రభాతవార్త:** శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీస్వామి వారి అమ్మవార్లకు ఆభరణాల తయారీ నిమిత్తం మక్తల్ మున్సిపల్ చైర్మన్ బాల్చేడ్ పావని మల్లికార్జున్ దంపతులు 10 గ్రాముల బంగారం ఆలయ ప్రధాన అర్చకులు ప్రాణేశాచారి, అరవింద చారిలకు సమర్పించడంజరిగింది. ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె.శ్రీనివాసులు, బిజెవైఎం జిల్లా కార్యదర్శి మంజునాథ్ పాల్గొన్నారు.

# మాదిగ పంతం బీజేపీ అంతం

**జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం ఇవ్వండి**

**ఎబిసిడి వర్గీకరణతో మాదిగలకు అన్యాయం**

**మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి**



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పిడమర్తి

**కొత్తకోట,మార్చి 23,ప్రభాతవార్త :** మాదిగల పంతం బీజేపీ అంతం అనే నినాదంతో మాదిగల 12 శాతం రిజర్వేషన్ల అమలుకై మాదిగ జేఏసీ నిరంతరం పోరాడుతుందని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి పేర్కొన్నారు.జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.శనివారం వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ కేంద్రంలోని మాదిగ జేఏసీ ఇంచార్జి నారమాన్ ప్రవీణ్ అధ్యక్షతన శ్రీ సాయి బంకేట్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఎబిసిడి వర్గీకరణ ద్వారా మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు.భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ రామమందిరాన్ని కట్టించి ఓట్లు అడుగుతున్నాడు కానీ మాదిగలకు ఎం చేశాడని మనం ఓట్లు వేయాలో ఆలోచించండని అన్నారు.మనకు రిజర్వేషన్లు అమలు చేశాడని ఓటు వేద్దామ లేక మన కుల నాయకుని అడ్డుపెట్టుకున్నందుకు ఓటు వేయాలో ఆలోచన చేయాలని సూచించారు.దేశం మొత్తంలో 10 శాతం ఉన్నది బీజేపీ పార్టీ దేశాన్ని ఏలుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ పార్టీ అంబేద్కర్ వాదులకు వ్యతిరేకి అని అన్నారు.మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని అలాగే కుల వివక్ష వల్ల క్రైస్తవులు,ముస్లింల పై దాడులు జరుగుతాయని పేర్కొన్నారు.2014 నుండి మాదిగ జేఏసీని స్థాపించి మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం చేస్తామని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 19 శాతం మాదిగలు ఉన్నారని చెప్పడం జరిగిందని మేము 19శాతం అడగడం లేదు కేవలం 12 శాతం మాత్రమే రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.బీజేపీ ప్రభుత్వం రాజీవ్ స్కాలర్షిప్ ను మాదిగలకు లేకుండా చేసిందని మండిపడ్డారు.మాదిగల ఆర్థిక స్థితిగతులను ఓర్వలేక బీజేపీ పార్టీ రిజర్వేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు.పదవులు వస్తుంటాయి పోతుంటాయి కానీ మన జాతికి న్యాయం జరిగే వరకు మాదిగల హక్కుల కోసం నిరంతరం పని చేస్తానని తెలిపారు.మాకు కావాల్సింది ఎబిసిడి వర్గీకరణ కాదు మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేశారు.అన్ని స్థానాల్లో మాదిగలకు అన్యాయం జరుగుతుందని సీట్ల కేటాయింపులో కూడా మాదిగలకు అన్యాయం జరుగుతుందని అన్నారు.ఇప్పటికైనా వరంగల్, కంటోన్మెంట్ సీట్లను మాదిగలకుకేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముందుగా కొత్తకోట మండలం పాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ట యాదన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డమీది గోపాలకృష్ణ,రాష్ట్ర యూత్ అధ్యక్షుడు మహేష్,రాష్ట్ర నాయకులు దేవకొండ నరేష్,ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సురేష్,ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు రామలింగం,కాంగ్రెస్ ఎస్సి సెల్ రాష్ట్రఉపాధ్యక్షుడు పల్లెపాగు ప్రశాంత్,మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్,జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్,బోయజ్, మైబు,యువ న్యాయవాధి మునగారి కృష్ణ,నవీన్,రాకేష్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

## మన్యంకొండ శ్రీఅలివేలుమంగతాయారు ఉత్సవాలు ప్రారంభం

**- స్వర్ణాభరణ అలంకరణలో అమ్మవారు - నేడు ధ్వజారోహణం**

**- 25న అమ్మవారి తిరుకళ్యాణమహోత్సవం, రాత్రికి విమానరథోత్సవం**

**దేవరకద్ర,మార్చి23 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ అలివేలుమంగ తాయారు బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది గట్టుపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నెల రోజులుకు దిగువకొండ వద్ద కొలువుదీరిన అమ్మవారి ఉత్సవాలను ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ అమ్మవారి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంప్రదాయరీతిలో ఉత్సవాల మొదటిరోజు అమ్మవారి సన్నిధిలో అంకురార్పణ పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అలాగే పుణ్యహవచనం,అభిషేకంతదితర పూజలునిర్వహించారు.పురోహితుల వేధమంత్రాల మద్య ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ ,ఈఓ శ్రీనివాసరాజు,ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య, పాలక మండలిసభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**స్వర్ణాభరణ అలంకరణలో అమ్మవారు :** మన్యంకొండ శ్రీ అలివేలుమంగ తాయారు బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారిని శనివారం వివిద బంగారు అభరణాలతో స్వర్ణాలంకరణ చేశారు. అలాగే వివిద రకాల పూలతో సర్వాంగ సుందరంగా శోభాయమానంగా అలంకరించారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దేవస్థానాన్ని రంగురంగుల విధ్యుత్ బల్బులతో ముస్తాబు చేశారు.



**-బ్రహ్మోత్సవ విశేషోత్సవాలు:** మన్యంకొండ శ్రీఅలివేలుమంగతాయారు బ్రహ్మోత్సవాలు ఈ నెల 27వరకు జరుగనున్నాయి. ఈ నెల 24న అమ్మవారి సన్నిధిలో ధ్వజారోహణం,25న తిరుకళ్యాణ మహోత్సవం,ఈ తిరుకళ్యాణ మహోత్సవానికి జిల్లానుండేగాక వివిధ ప్రాంతాలనుండి భక్తులు మన్యంకొండకు భక్తులు అధికసంఖ్యలో తరలివస్తారు. ఈ సందర్భంగా ఆ రోజు దేవస్థానం ముందున్న కళ్యాణమండపంలో అమ్మవారి తిరుకళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువలా నిర్వహిస్తారు. అలాగే అదే రోజు అమ్మవారి గరుధవాహనసేవ,రాత్రికి విమానరథోత్సవాన్ని నిర్వహిస్తారు. దేవస్థానం ముందుఈరథోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఈ నెల 26న అశ్వవాహనసేవ,27న పూర్ణాహుతి, వసంతోత్సవం, అవబృతస్నానం,నాకబలి పూజలను నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమాలతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

## ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

**వనపర్తి టౌన్ మార్చి 23 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు ప్రపంచ క్షయ వ్యాధి పురస్కరించుకొని వనపర్తి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న వైద్యా అధికారులు సూపర్వైజర్లు ఆశ కార్యకర్తలకు డిప్యూటీ డిహెచ్ఓ డాక్టర్ శ్రీనివాసులు,ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వంశీ క్షయ వ్యాధి మీద అవగాహన కల్పించడం జరిగింది.క్షయ వ్యాధి యొక్క లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు రావడం రాత్రిపూట చెమటలు రావడం,ఆకలి కాకపోవడం, బరుగు తగ్గడం ఈ యొక్క లక్షణాలు ఎప్పుడైతే ఉంటాయో దగ్గర ప్రాథమిక కేంద్రంలో తెమడ పరీక్ష చేయించుకొని పాజిటివ్ వస్తే ఆరు నెలల మందులు వాడినట్లయితే ఆ వ్యాధిని అరికట్టించవచ్చని ఈ యొక్క పరీక్షలకు,మందులు ఎటువంటి డబ్బులు కట్టవలసిన అవసరం లేదని ఉచితంగా ప్రాథమిక కేంద్రంలో మందులు ఇస్తారని అన్నారు.టీపీ పేషంట్లకు ప్రతినెలా500 రూపాయలు ప్రోత్సాహంగా జీతభత్యం అందిస్తామన్నారు.కార్యక్రమంలో ఉత్తమప్రతిభ కనబడినటువంటి వారు డాక్టర్ రాజేష్,డాక్టర్ కృష్ణ కుమారి,డాక్టర్ జోషి,బషీర్ ఖాన్ పలువురు ఉద్యోగులకు ప్రశంస పత్రాలు డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాసులు చేత అందుకున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




ప్రశంస పత్రాలు అందిస్తున్న డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాసులు

## ఉపాధి కూలీలకు బాసటగా సిఐటియు

**ఆత్మకూర్ మార్చి23 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేసేందుకు కుట్రలు తెలుపుతున్న తరుణంలో ఉపాధి కూలీలకు బాసటగా సిఐటియు పోరాటాలు కొనసాగిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు వెల్లడించారు. ఉపాధి కూలీలకు మద్దతుగా శనివారం రోజు ఆయన ఆత్మకూరు మండలంలోని మోట్లంపల్లి తదితర గ్రామాలలో ఉపాధి కూలీలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యూపీఏ హయాంలో ఉపాధి హామీ పథకం చట్టాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలబడిన తరుణంలో ప్రస్తుత బిజెపి ప్రభుత్వం మాత్రం దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తుందని ఆయన ఆరోపించారు. ఉపాధి కూలీలు పనులు కొనసాగిస్తున్న ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించకుండా అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు పనులు కొనసాగుతున్న ప్రదేశాలలో మెడికల్ క్యాంపులుఏర్పాటు చేయాలని మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రస్తుతం వేసవికాలంలో ఎండలు దంచికొడుతున్న సందర్భంగా ఉపాధి కూలీలు విశ్రాంతి తీసుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుంటూ జిల్లా ఉన్నతాధికారులకు వ్యవసాయ కార్మిక సంఘం తరపున నివేదికలు అందజేసి ఉపాధి హామీ పథకం చట్టాన్ని కాపాడుకనేందుకు కూలీలు తమ వంతు పాత్ర పోషించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్యాంసుందర్, అజయ్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాజు

## ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న ప్రధాని మోడీ

**- వామపక్షాల సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి23 ప్రభాతవార్త:** దేశంలో సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల ఐక్యతను బలహీనపడటం కోసమే ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అధ్యక్షులు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయించారని భారత కమ్యూనిసు పార్టీ సీపీఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు ఏం.బాలనరసింహ విమర్శించారు. వామపక్ష పార్టీల జాతీయ పిలుపులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం.బాల నరసింహ, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు హాజరై మాట్లాడారు.ధైర్యం ఉంటేప్రతిపక్షాలను రాజకీయంగా ఎదుర్కొ లేని ప్రధాని మోడీ బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల మీద ప్రాంతీయ పార్టీ నాయకుల మీద కక్ష్య సాధింపు చర్యలు చేపట్టడం, లోకసభ ఎన్నికల్లో సమయంలో తన ప్రత్యర్థులైన ప్రధాన పార్టీలను ఈడీసీబిఐ వంటి సంస్థల చేత భయభ్రాంతులను కలిగించడం తప్ప వేరే ఏం చేయ లేక అరెస్టులు చేయించడం సిగ్గుమాలిన చర్యలు అని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పలువురు నాయకులు ఆనంద్, జి.కే.కేశవులు గౌడ్, తస్నీరు నరసింహ,మారేడు శివశంకర్, వెంకటయ్య, గీత, అశోక్, రామయ్య తదితరులు ఉన్నారు.




నిరసన తెలుపుతున్న వామపక్ష పార్టీల నాయకులు

## గండి ఆంజనేయ స్వామికి ఇత్తడి కవచం వితరణ



బుద్దారం గండి ఆంజనేయ స్వామికి తొలి కవచం అందజేస్తున్న శ్రీనివాసచారి

**గోపాలపేట,మార్చి 23,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా గోపాలపేట మండలం బుద్దారం గండి ఆంజనేయ స్వామికి ఇద్దరి కవచం తొడగడం జరిగింది. బుద్దారం గ్రామానికి చెందిన శ్రీనివాసచారి లావణ్య దంపతులు వారి తల్లి దండ్రులైన యాదగిరి రాములమ్మల జ్ఞాపకార్థం శ్రీ గండి ఆంజనేయ స్వామి హెచ్చరికవచం చేయించారు.ఈ కవచాన్ని ఆభరణాల కార్యనిర్వాహణాధికారి రామేశ్వర శర్మకు గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు.అనంతరం ఆంజనేయ స్వామికి ఆకు పూజ అభిషేకం ప్రత్యేక కార్యక్రమాలు చేశారు. అనంతరం అభరణాలు అందజేసిన శ్రీనివాస్ చారి లావణ్య దంపతులకు ఆలయ జూనియర్ అసిస్టెంట్ శాలువాగప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య బి ల్లకంటి రాజు,లచ్చ గౌడు,డిసీసీ ఎం హర్యా నాయక్,మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5800 ధర పలికిన ఆముదాలు

**దేవరకద్ర,మార్చి23 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డు కు శనివారం రైతులు 19 కింటాళ్ళ ఆముదాలను విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.5800 ధర పలికింది.అతి తక్కువగా కూడ అంతే ధర పలికింది.అలాగే 20 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులువిక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్ సోన ధాన్యానికి రూ.2052 ధర పలికింది.అలాగే అతి తక్కు వగా కూడ అంతే ధర పలికిందని మార్కెట్ అధికారులు తెలిపారు.

## జేపీఎన్సీఈలో షహిద్ దివస్

### 100 మంది యువకుల రక్తదానం



రక్తదానం చేస్తున్న జేపీఎన్‌సి రవికుమార్, మధు, యువకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి23 ప్రభాతవార్త :** జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో షహీద్ దివస్ (భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి)ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బలగం సినిమా నటుడు మైము మధు పాల్గొన్నాడు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు.ఈ సంద్భంగా మధు ప్రసంగిస్తూ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు గొప్ప స్వాతంత్ర సమరయోధులు అని వివరించారు. వారి వర్ధంతినాడు కళాశాలలో రక్తదానం చేయడం ద్వారా ఒకరికి ప్రాణదానము చేసిన వారమవు తామని అన్నారు. కళాశాల ఛైర్మన్ కెఎస్ రవికుమార్ మాట్లాడుతూ కళాశాలలో గత 23 సంవత్సరాలుగా షహీద్ దివస్‌ను జరుపుకుంటున్నామని అన్నారు. చిన్న వయసులోనే దేశంకోసం ప్రణాలు అర్పించిన గొప్ప మహనీయులని అన్నారు.ఇటువంటి మహనీయుల త్యాగాలను స్మరించుకొని వారికి నివాళులర్పించడం మనబాధ్యత అన్నారు.వారి పోరాటాలను, బలిదానాలను గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఇందులోసుమారు 100 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.కార్యక్రమంలో కళాశాలకార్యదర్శి వి.వెంకటరామారావు, ప్రిన్సిపాల్ డా. సుజీవన్‌కుమార్, కళాశాల పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా. ఇవి చంద్రశేఖర్ వివిధ శాఖల విభాగాధిపతులు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐ పార్టీల నిరసన



**వనపర్తి టౌన్ మార్చి 23 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వనపర్తి పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమానికి సిపిఎం వనపర్తి పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య అధ్యక్షుని వహించి ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు, సిపిఐ నాయకులు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణి తీవ్రంగా ఖండించారు.స్వచ్ఛందంగా పనిచేసే సంస్థలైన ఈడి-ఐటి-సిబి ఐలను తమ జేబు సంస్థలుగా బిజెపి ప్రభుత్వం వాడుకుంటుందని అన్నారు.బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చట్ట ఉల్లంఘనలు జరుగుతున్న పట్టించుకోకుండా బిజెపి ఏ ఇతర రాష్ట్రాల్లో మాత్రం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తుందని విమర్శించారు.ఇందులో భాగంగా ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్,తెలంగాణ ఎమ్మెల్సీ కవితను అరెస్టుల పర్వం కొనసాగించిందని విమర్శించారు.మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బ్యాంకు అకౌంట్లను సీజ్‌చేసి ఎన్నికల్లోదెబ్బతీయాలని చూస్తున్నారని తెలిపారు. ఇలాంటి నిరంకుశ విధానాలను తిప్పి కొట్టాలని ప్రతిపక్ష పార్టీలపై చేస్తున్న దాడులనునిరసించాలని అన్నారు.ఎలక్ట్రోరల్ బాండ్స్ పేరుతో అవినీతి నల్లధనాన్ని బిజెపికి వచ్చేందుకు దాడులు చేసి 6500 కోట్ల రూపాయలు దోచుకున్నదని ఈ వివరాలు ఎస్బిఐని బయట పెట్టమని సుప్రీంకోర్టు అడిగితే జూన్ నెలదాక వీలు కాదని బిజెపికి వంతు పాడిందని దానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో సిపిఎం పార్టీ దరఖాస్తు చేసి ఎలక్ట్రోల్లో బాండ్స్ వివరాలు బయట పెట్టించిందని అన్నారు.నూటికి 98 శాతం ఎలక్ట్రోరల్ బాండ్స్ బిజెపికి కార్పొరేట్ సంస్థల నుండి 6500 కోట్లు ముట్టాయని ఎస్బిఐ పైన సిపిఎం కేసు వేసి రాబట్టిందని అవినీతి బిజెపి సొంతమని అలాంటి పార్టీ దొంగే దొంగ అన్నట్టు అవినీతి మరకలతో నడుస్తున్న బిజెపి ఇండియా కూటమిపైన బలహీనం చేసేందుకుకుట్రలు చేస్తుందని విమర్శించారు.దీనికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఆలోచించి బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజు,సిపిఎంపట్టణ నాయకులు జి.బాలస్వామి,పరమేశ్వర చారి,గంధం గట్టయ్య,సాయి లీల,బిసన్న,ఎ.రమేష్,నందిమల్ల రాములు, మద్దిలేటి, త్యాగయ్య,సిపిఐ నాయకులు గోపాలకృష్ణ,మహేష్,విష్ణు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్



**ఉప్పునుంతల, మార్చి 23 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని శనివారం తహసిల్దార్ శ్రీకాంత్ తనిఖీ చేశారు. ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మేడిపూర్ మల్లేష్‌కు సూచించారు. ఈనెల 18 నుంచి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు సజావుగా సాగుతున్నాయని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రం ఆవరణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉప్పునుంతల ఎస్సై లెనిన్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎటువంటి సౌకర్యాలు లేకుండా చూడాలని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మేడిపూర్ మల్లేష్‌కు సూచించారు.

# ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు



భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**కల్వకుర్తిరూరల్, మార్చి 23, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలను మార్చాల గ్రామంలో యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మార్చాల గేటు వద్ద యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురునివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో భారతదేశ ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న సమయంలో భగత్‌సింగ్ అనేక ఉద్యమాలను చేపట్టి తెల్లదొరలను పాల ద్రోలేందుకు అహర్నిశలు కృషి చేసి అసువులు బాసిన మహనీయుడు అని ఆయనను కొనియాడారు. తెల్లదొరలను తరిమికొట్టే సమయంలో భగత్‌సింగ్ తన అనుచరులతో కలిసి దాడి చేయగా తెల్లదొరలు మృతి చెందడంతో భగత్‌సింగ్‌తో పాటు రాజ్‌గూరు, సుఖ్‌దేవ్‌ల బంధిచేసిన తెల్ల దొరలు 1931 మార్చి 23న ఉరితీశారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, ఖాజాపాష, పరమేష్, శరత్, సామేలు, శ్రీను,బాలయ్య, భాస్కర్‌రెడ్డి, రాంరెడ్డి, లక్ష్మయ్యగౌడ్, శ్రీశైలం ఉన్నారు.

**ఆత్మకూర్,మార్చి 23,ప్రభాతవార్త:** దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన షహీద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి పురస్కరించుకొని సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో శనివారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అంతకు ముందుగా సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో ఉమ్మడి మండలంలోని అమరచింత నందిమల్ల మస్తీపూర్ మూలమల్ల తదితర గ్రామాల మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆత్మకూరు పట్టణంలోని పురవీధుల గుండా కూడా బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి హనుమంతు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తుల చరిత్రను వక్రీకరిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తప్పుడు విధానాలను అవలంబిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జాతీయనాయకుల చరిత్రను భావి భారత పౌరులకు తెలపాల్సిన అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం పాఠ్యాంశాలలో ప్రత్యేకించి జాతీయ నాయకులకు సంబంధించిన చరిత్రను వక్రీకరిస్తూ పాఠ్యాంశాలను తొలగించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పతనావస్థితికి చేరుకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రజా పోరాటాలను ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నాయకులు రాజన్న రాజు,కురుమన్న ముస్లామని ఏసన్న వెంకటేష్ సత్యనారాయణ విజయ్ గణేష్ తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్,మార్చి23,ప్రభాతవార్త :** భగత్ సింగ్ సుఖ్ దేవ్,రాజ్ గురు వర్ధంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసి చిన్న వయసులోనే ఉరికొయ్యాను ముద్దాడిన మహనీయులు భగత్ సింగ్ భారత మాతకు ద్యాస్య విముక్తి కలిగించే పోరాటంలో తెల్లవాడి గుండెలను చీల్చి చెండాడిన వీర యోధులు భగత్ సింగ్ సుఖ్ దేవ్,రాజ్ గురు ఆ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో గోపాలపేట మండల ఇన్చార్జి సత్య శీలా రెడ్డి అడ్వకేట్ బుచ్చన్న రమేష్‌గౌడ్ తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు ఆదిత్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల మార్చి23 ప్రభాతవార్త:** ఎస్ఎఫ్ఐ , డివైఎఫ్ఐ రైతు సంఘాల ఆధ్వర్యంలో గోపాల్‌దిన్నే గ్రామంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా భగతసింగ్‌చిత్రపటానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అతి చిన్న వయసులోనే ఈ దేశానికి స్వాతంత్రం రావాలని ఉరికమ్మని ముద్దాడి అమరుడైన భగత్‌సింగ్ కలలు కన్న ఆశయాల కోసం మనమందరం కంకణ బదులు కావాలని, దేశానికి స్వాతంత్రం వస్తే కులాలు, మతాలు, ధనిక, పేద అనే తేడా లేకుండా అందరూ సమానంగా బతికే వ్యవస్థ వస్తుందని ఆలోచనతో తన ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టి అమరుడైన భగత్‌సింగ్ రాజుగురు సుకుదేవులకు విప్లవ జోహార్లు అర్పిస్తూవారిఆశించిన ఆశయాలు కోసం ముందుకు కొనసాగించాలని వారి ఆశయాలకు విరుద్ధంగా పరిపాలిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ఓడించే విధంగా ప్రయత్నం చేయాలని



భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు నిరంజన్, భాస్కర్, వెంకటేష్, వెంకటయ్య, శ్రీకాంత్, లక్ష్మణ్, రాముడు, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

**కొత్తకోట మార్చి 23 ప్రభాతవార్త:** మదనపురం మండలంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, కెవిపిఎస్ ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు మొగిలి వెంకట్రాములు మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలో పాల్గొని కేవలం 23 ఏళ్ల వయసులో ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప దేశభక్తుడు భగత్‌సింగ్ నేడు దేశాన్ని పాలిస్తున్న బిజెపి కానీ అది తొడుక్కున్న మతం ముసుగు ఆర్ఎస్ఎస్ గానీ జాతీయోద్యమంలో ఏనాడు పాల్గొనలేదని అన్నారు. అటువంటి కుహనా దేశభక్తులు నేడు తామే అసలైన దేశభక్తులమని చెప్పుంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు. దేశభక్తి ముసుగులో ప్రజలందరికి భ్రమలు కల్పిస్తూ నిరంతరం జాతీయవాదం పేరుతో యువతను, విద్యార్థులను పక్కదోవ పట్టిస్తున్నావారు. దేశద్రోహులవుతారు కానీ దేశభక్తులెట్లా అవుతారు. దేశం కోసం, దేశ ప్రజల అభివృద్ధి కోసం పాటు పడే వాళ్ళ అసలైన దేశభక్తులు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్‌రాములు, డివైఎఫ్‌వై నాయకులు చిరంజీవి, చెన్నయ్య, కురుమన్న, పరుశురాములు, సిఐటియునాయకులు విష్ణు, మనీవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీశ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జె.యం.వివేక్, వెంకట్‌రాములు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలస్వామి, శ్రీనివాసులు, కృష్ణ పాల్గొన్నారు.







## బీడీ కార్మికుల సభను విజయవంతం చేద్దాం

### ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి డా.పి. యాదగిరి

**చిన్నచింతకుంట, మార్చి 23 ప్రభాతవార్త:** బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ నేడు మండల కేంద్రంలోని సంతబజారులో నిర్వహించే బీడీ కార్మికుల సభకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టిఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి పి.యాదగిరి కోరారు. బీడీ కార్మికుల సభకు ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.సిద్ధి రాములు, కెవిఎన్‌పిఎస్ జాతీయ కన్వీనర్ బండారి లక్ష్మయ్య, రాజ్యాంగ పరిరక్షణ కమిటి జిల్లా కన్వీనర్ ఎండి హనీఫ్, టిఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పి. విజయ్‌కుమార్‌లు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని ఆయన తెలిపారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి బీడీ కూలీ పెంచాలని ఒప్పందం ఈనెల 31తో ముగుస్తుంది. బీడీ కూలీ ఏప్రిల్ 1 నుండి కొత్త కూలీ ఇవ్వాలి. పిఎఫ్‌లో యజమాని వాట వేయాలి, పిఎఫ్‌లో ఉన్న సమస్యలను యాజమాన్యాలే పరిష్కారం చేయాలి, గ్రాటివిటీ చట్ట ప్రకారం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల సభను కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ ఎంపి మంద జగన్నాథంను కలిసిన కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి మల్లురవి



**ఇటిక్యాల, మార్చి 23 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎంపి మల్లురవిని అధిష్టానం ప్రకటించింది. అందులో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని నాగర్‌కర్నూల్ మాజీ ఎంపి మంద జగన్నాథం, అలంపూర్ నియోజకవర్గం మాజీ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి మంద శ్రీనాథ్‌లను వారి నివాసంలో కాంగ్రెస్ నాగర్ కర్నూల్ ఎంపి అభ్యర్థి మల్లురవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి,మాజీ ఎంపి మల్లురవి, మందజగన్నాథం, మంద శ్రీనాథ్‌లతో సమావేశమై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి తన గెలుపుకోసం సహకరించాలని అలాగే పూర్తి స్థాయిలో మద్దతు కావాలని వారితో మాట్లాడారు. సానుకూలంగా వారు స్పందిస్తూ గెలుపుకోసం కృషి చేస్తామని ఎంపి అభ్యర్థి మల్లురవికి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగాఎంపి అభ్యర్థి మల్లురవిని వారు సన్మానించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రను చెరిపివేయకండి: ఎస్ఎఫ్ఐ నాయకులు

**ఆత్మకూర్ మార్చి23 ప్రభాతవార్త:** దేశవ్యాస్తంగా పాఠ్యపుస్తకాలలో ఉన్నటువంటి విప్లవకారుల చరిత్రను చెరిపివేయకండి భారత విద్యార్థి సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. రాజు తదితరులు విజ్ఞప్తి చేశారు భగత్‌ంగ్ 93వ వర్ధంతి పురస్కరించుకొని శనివారం రోజు ఆత్మకూర్ పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొనని నేతలను దేశభక్తులుగా కొరియాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విప్లవకారుల చరిత్రను పాఠ్యపుస్తకాలలో చెరిపివేయడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు కేవలం 23 సంవత్సరాలకే దేశభక్తి కోసం ఉరికంబమెక్కి భారతదేశ యువతకు ఆదర్శంగా నిలిచినటువంటి భగత్ సింగ్ రాజగురు సుకుదేవుల ఆశయాల కొనసాగింపుకు భారత విద్యార్థి సమాఖ్య నిర్విరామంగా కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి కుహనా విధానాలను విడనాడి దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర వీరులను భవిష్యత్తు తరాలకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రణయ్ భాస్కర్ విజయ్ తదితరులతో పాటుగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

### ● వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి వెంకటేశ్వరరావు



**అమరచింత మార్చి 23 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రలోని బీసీ కాలనీలో వనపర్తి డిఎస్పి,వెంకటేశ్వరరావు, ఆత్మకూర్ సిఐ,శివకుమార్ నేతృత్వంలో పోలీసులు ఇంటింటికి తిరుగుతూ వాహనాలను తనికి నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, వాహన యజమానులు డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్,వాహనాలకు సంబంధించిన ఆర్సి బుక్ ఉండాలని లేనిచో వాహనాలను సీజ్ చేస్తామని డి.ఎస్.పి వాహనదారు లా యజమానులను హెచ్చరించారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు తప్పనిసరిగా డ్రైవంగ్ లైసెన్స్ కలిగి ఉండాలని హెల్మెంట్ లేకుండా ప్రయాణించరాదని వాహనంపై ముగ్గురు ప్రయా ణిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు.ప్రజలు సైబర్ నేరగా ళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని వనపర్తి జిల్లాలో యాప్ ద్వారా ప్రజలు మోసపోతున్నారని గుర్తు తెలియని వ్యక్తులు ఓటిపి బ్యాంక్ అకౌంట్ నెంబర్ అడిగితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని డి.ఎస్.పి ప్రజలను కోరారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా మీకు నచ్చిన రాజకీయ పార్టీలకు ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు.తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మద్యం తాగి నడపడం వల్ల ప్రమాదాలు జరిగి కుటుంబాలు బాధపడతాయని ఆయన అన్నారు శాంతి భద్రతల పరిరక్షణ కొరకే పట్టణంలో కాటన్ సెర్చ్ నిర్వహించామని ఆయన తెలిపారు.కాటన్‌సెర్చ్‌లో ఇద్దరు సిఐలు,ఎనిమిది మంది ఎస్ఐలు, 62 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాలు నిర్భయంగా రాసేవారంతా జర్నలిస్టులే

### జర్నలిస్ట్ విలువలను కలరాస్తే సహించేది లేదు : టియుడబ్ల్యూ (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్

**వనపర్తి టౌన్,మార్చి 23,ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యానికి జర్నలిస్టులు మూల స్తంభంగా పిలువబడే ఫోర్త్ స్టేట్ జర్నలిస్టులు ఇప్పుడు ఇబ్బందుల్లో ఉన్నారని,న్యాయమైన డిమాండ్లను పోరాడి గెలిచి సాధించుకుంటుందని టియు డబ్ల్యూ (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్ అన్నారు.శనివారం జాతీయ మీడియా పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో రాజీవ్ చౌక్‌లో సంఘాలకు అతీతంగా జర్నలిస్టుల డిమాండ్స్ డే ను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియా బాధ్యతలు అనేక రకాలుగా రాను రాను విస్తరించాయని.ప్రజలకుసమాచారాన్ని చేరవేసే క్రమం నుంచి పాత్రికేయ వృత్తి అనేక రంగాలుగా జర్నలిస్టులకు ఉపయుక్తంగా ఉంటున్నారన్నారు.అదేవిధంగా జర్నలిస్టు సంఘాల కృషితోనే లేక ఓటు బ్యాంకు రాజకీయాలతోనే రానురాను మేంఅధికారంలోకి వస్తే జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని ప్రభుత్వాలు ప్రకటించడం హామీలుగానే మిలిగాయన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారో ఈ కారణంతో అటు పాలకుల ఇటు డిజిటల్ మీడియా మీద విషం కక్కుతూ వస్తున్నారు.అయితే డిజిటల్ మీడియా వేదికలో కొందరు జర్నలిజం ముసుగేసుకున్న వ్యక్తులు జర్నలిజం కట్టుబాట్లను,విలువలను తంగలో తొక్కి విశృంఖలంగా ప్రవర్తిస్తున్నారు.స్థానంలో ఉన్న వ్యక్తులు,పార్టీల నేతలపై నిత్యం సామాజిక మాధ్యమాల వాడకూడని భాషను వాడుతూ తప్పుడు ప్రచారం చేస్తూ పాత్రికేయ వృత్తికి తీరని మచ్చను తెచ్చి పెడుతున్నారు.జర్నలిస్టు నిజాయితీ,నిబద్ధత,సామాజిక స్పృహ ఉన్నవారంతా కలం యోధులే.కొందరు సమాజంలో వింత పోకడలు అవలంబిస్తున్న వాళ్ల ఇలాంటి పోకడలవల ప్రజాస్వామ్యాన్నే ప్రమాదంలో పడేసే వ్యవహారంగా ఉన్నది.జర్నలిజం ముసుగులో రాజకీయాలు నెరిపే వ్యవహారంతో నిజంగానిఖార్సయిన జర్నలిజానికి ఇబ్బందికర పరిస్థితులే ఏర్పడ్డాయి.ఏదేమైనా దశబ్ద కాలంగా పోరాటాలు చేస్తూ ప్రతి ఒక్క జర్నలిస్టు సమస్యల మీద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వినతుల రూపంలో ఇచ్చి సమస్యలనుపరిష్కరించామన్నారు.ఏ ప్రభుత్వమైనా జర్నలిస్టుల పక్షపాతిగా వ్యవహరించాలని కోరారు.కేంద్రంలో కేంద్ర మీడియాను ప్రక్షాళన చేయాలన్నారు.న్యాయమైన జర్నలిస్టుల డిమాండ్లను పరిష్కరించందు వరకు ఉద్యమిస్తామని అన్నారు.ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి జర్నలిస్టుల సమస్యల్లో తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఆయన సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యపై గళం విప్పుతానని,వారి నాయకులమైన డిమాండ్లను వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు.అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వంవల్లే జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని,పార్లమెంటు ఎన్నికల్లో పోటి చేస్తున్న ఎంపీ అభ్యర్థులకు మా విన్నపాలను సమర్పించి కేంద్రం ప్రభుత్వం జర్నలిస్టుల పై సానుకూలతగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మల్యాల బాలస్వామి, ఉషన్న,మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,వివిధ దినపత్రికలో పనిచేస్తున్న స్టాపర్లు,తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

## ప్రారంభమైన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**ఉప్పునుంతల, మార్చి 23 ప్రభాతవార్త:** మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులచే లక్ష్మి నరసింహస్వామి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 8 గం.ల నుంచి 9 గం.ల వరకు హోమాలు, పూర్ణాహుతి, ఉదయం 10.30 గం.ల నుంచి 1.30 గం.ల వరకుధ్వజారోహణం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి ఛైర్మన్ మాధవారం రాజులరావు, ఈఓ శ్రీనివాసరావు, పాలకమండలి, గ్రామస్తులు పాల్గొన్నారు.

**నేడు శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణోత్సవం:** మామిళ్ళపల్లి గ్రామంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు ఆదివారం శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణోత్సవం నిర్వహస్తున్నట్లు ఆలయ కమిటి ఛైర్మన్ మాధవరం రాజల్‌రావు, ఈఓ శ్రీనివాస్‌రావులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించే కళ్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు పేర్కొన్నారు.కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నందున భారీఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణోత్సవం తిలకించేందుకు హాజరు కావాలని వారు కోరారు.



శ్రీలక్ష్మి నరసింహస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు

## 25న హోలీ జరుపుకోవాలి



మాట్లాడుతున్న విహెచ్‌పి నాయకులు

**మక్తల్, మార్చి 23 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి. భీమ్‌రెడ్డి మాట్లాడుతూ హోలీ పండుగను వేద పండితుల సూచన ప్రకారం నేడు ఆదివారం రాత్రి 11 గం.లోపు కామదహనం నిర్వహించుకుని మరుసటిరోజు అనగా రేపు సోమవారం హోలీ పండుగ ఉత్సవాలు జరుపుకోవాలని, రసాయనాలతో కూడిన రంగులతో కాకుండా సాధారణమైన రంగులతో హోలీ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న,భజరంగ్‌దళ్ జిల్లా సహ ప్రముఖ్ వాకిటి రమేష్, ప్రఖండ సహ ప్రముఖ్ రాహుల్,పట్టణ సహప్రముఖ్ రామాంజనేయులు, బాలరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ చౌరస్తాగా నామకరణం



భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్, మార్చి23 ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా స్థానిక మక్తల్‌లో ఎ టు జడ్ మెడికల్ ముందున్న చౌరస్తాకు భగత్‌సింగ్ చౌరస్తాగా నామకరణం చేశారు. ఈసందర్భంగా పిడిఎస్‌యు, పివైఎల్, అంబేద్కర్ యువజన సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ 1931 మార్చి 23 భగత్‌సింగ్,రాజగురు, సుఖ్‌దేవ్‌లు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేత అతి చిన్న వయసులో ఉరి తీయబడ్డారని దేశ పాలకుల దేశభక్తిని వదిలి విదేశీ సామ్రాజ్యవాదులు ఊడిగం చేస్తున్నారు. దేశ సంపదను సార్వభౌమత్వాన్ని తాకట్టుపెట్టబడుతున్నాయని రాజ్యాంగ హక్కులను స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను కాలరాసి నిర్బంధాన్ని అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. భాస్కర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పృథ్వీ రాజ్,ప్రగతిశీల యువజన సంఘంజిల్లా ఉపాధ్యక్షుడు సిద్ధూ, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి అజయ్, అచల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సలీమ్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కిరణ్,ఉపాధ్యక్షులు భూటో,అచలభారత రైతు సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శారద, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వెంకటేష్, ఆంజనేయులు, త్రిమూర్తులు, పిడిఎస్‌యు పివైఎల్ నాయకులు సంధ్య పాల్గొన్నారు.

## శనైశ్చరస్వామికితిల, తైల అభిషేక పూజలు



**బిజినేపల్లి, మార్చి23 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామంలో శనివారం శనిత్రయోదశి సందర్భంగా శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా.గవ్వమఠం విశ్వనాథశాస్త్రి ఆధ్వర్యంలో శనేశ్వరస్వామికి, పరమ శివునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మాసంలోశనివారం అష్టమి,నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు రావడం ప్రత్యేకత అన్నారు. భక్తుల జన్మరిత్యా, గోచార రిత్యా అర్ధాష్టమ శని, అష్టమశని, ఏలినాటి శనిగ్రహ దోషాలు తొలగులకు, శనిగ్రహశాంతి కొరకు శనేశ్వరస్వామిని నువ్వులనూనె, జిల్లెడుపూలు, జమ్మి ఆకులతో, బ్రహ్మసూత్రం గలపరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించడం విశేష పుణ్య ఫలితం అన్నారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఉమ్మడి జిల్లా వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు తెల్లవారుజాము నుండి స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకాలు, అష్టోతర, అర్చనలు పూజలు చేశారు. పరమ శివుని అభిషేక, రుద్రాభిషేక అర్చన పూజలలో వేలాదిగా భక్తులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ గోపాలరావు, గ్రామ ఆలయ కమిటి సభ్యులు, వీరశేఖర్, ప్రభా కర్,పుల్లయ్య,ఆలయ అర్చకులుగవ్వమఠం శాంతికుమార్, ఉమా మహేశ్వర్, మల్లికార్జున్, జయంత్, సాయి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైలం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**బాలానగర్, మార్చి 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నరేవల్లి మాజీ సర్పంచ్ చంద్రమౌళి సోదరుడు శ్రీశైలం కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే చర్లకోళ్ల లక్ష్మారెడ్డి శనివారం పరామర్శించారు. ఇటీవల బాలానగర్ మండలం చిన్నరేవల్లి గ్రామంలో బిజ్జుల శ్రీశైలం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డా. చర్లకోళ్ల లక్ష్మారెడ్డి బిజ్జుల శ్రీశైలం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బాలానగర్ మండల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇసుక డంపును స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

**బాలానగర్, మార్చి 23 ప్రభాతవార్త:** బాలానగర్ మండల పరిధిలోని మోతిఘనపూర్ గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆర్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం ఈ మేరకు మోతిఘనపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 13లో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపును స్వాధీనం చేసుకుని తహసిల్దార్ కార్యాలయానికి తరలించడం జరిగిందని తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా ఆర్ఐ వెంకటరెడ్డి పేర్కొన్నారు.



## తెలంగాణలో టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

**పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రామలింగం డిమాండ్**



**మక్తల్, మార్చి 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో దాదాపు ఐదు లక్షల మంది విద్యార్థులు టెట్ పరీక్ష రాసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిసి రాష్ట్ర ప్రభుత్వం పరీక్ష ఫీజును వారికి నచ్చినంత పెంచడం ఎంత వరకు సమంజమని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు. గతంలో టెట్ పరీక్ష ఫీజు రూ. 200ల ఉన్న ఫీజ్‌ను నేడు రూ. 1000లకు పెంచడం ఎంతవరకు అన్యాయమని ఆయన అన్నారు. గతంలో ఒక పేపర్ రాసేవాళ్ళకు 200లు రెండు పేపర్లు రాసే వారికి రూ. 300లు ఉండేది దాని అమాంతం రూ. 1000, రెండు వేలకు పెంచడం వల్ల బీద కుటుంబంలో ఉన్న విద్యార్థులకు తీవ్ర భారం పడుతుందని అన్నారు. పెంచిన టెట్ ఫీజును వెంటనే తగ్గించి పాత పద్ధతిలో కొనసాగించాలని అన్నారు.

## విద్యార్థులకు, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్



విద్యార్థులు, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్న దృశ్యం

**మాగనూరు, మార్చి 23 ప్రభాతవార్త:** జడ్పీహెచ్ఎస్ వడ్వాట్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు సిడబ్ల్యుసి (చైల్డ్ వెల్ఫేర్ కమిటి) ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కౌన్సిలింగ్ ఇచ్చారు. పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు డ్రాపౌట్ సమస్యలకు సంబంధించిన విషయంపై విచారణ చేయడానికి సిడబ్ల్యుసి (చైల్డ్‌వెల్ఫేర్ కమిటి) ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఇవాళ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించుకుని, వారికి కూడా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి ఛైర్‌పర్సన్ అశోక్ శ్యామల మాట్లాడుతూ విద్యార్థులకు ఏ చిన్న సమస్య వచ్చినా తమ హెల్ప్‌లైన్ 1098కు వెంటనే ఫోన్ చేయాలని, విద్యార్థుల కోసమే తాము 100 మంది పనిచేస్తున్నామని, ఎప్పటికీ తాము అందుబాటులో ఉంటామని, శ్రద్ధగా చదువుకోవాలని, బడులు మానవద్దని పిలుపునిచ్చారు. ఎవరైనా బాల్య వివాహాలు చేపట్టినట్లయితే తగిన చర్యలు ఉంటాయని హితవుపలికారు. కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయురాలు అనిత, సిడబ్ల్యుసి ఛైర్‌పర్సన్ అశోక్ శ్యామల, సభ్యులు యాదయ్య, రాధా, కమల, కవిత, బాలరాజు, వడ్వాట్ గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది అంగన్‌వాడి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నివాళులర్పించిన ఎమ్మెల్యే



**మాగనూరు, మార్చి23 ప్రభాతవార్త:** మండలంలోని పెగడబండ గ్రామానికి చెందిన కుమ్మరి శంకరప్ప (మాజీ వార్డు మెంబర్) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శుక్రవారం రాత్రి స్వర్గస్తులయ్యారు. వారి ఆత్మకు శాంతి కలగాలనివారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యేతోపాటు మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి



భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**మాగనూరు, మార్చి23 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రాజ్‌గురు సుఖ్‌దేవ్ భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాలరాజు పూలమాల వేసినివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నేటి సమాజంలో యువకులు భగత్ సింగ్‌లా దేశంకోసం యువత నిలబడాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నర్సింలు, డివైఎఫ్ఐ శంకర్, సాకేత్, నయన్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు భరత్‌కుమార్, జిల్లా నాయకులు ఆంజనేయులు, మాగనూరు శాఖ సెక్రెటరీ నర్సింలు, సురేష్ పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



**వనపర్తి టౌన్ మార్చి 23 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలో మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు గాంధీ చౌక్ లో మహమ్మదీయ మజీద్ దగ్గర ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. అయినా మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని అందరూ భక్తి శ్రద్ధతో ఈ నెల మాసంలో ముస్లింలందరూ జరుపుకుంటారు అని అన్నారు. ఈయొక్క ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పెద్ద ఎత్తున మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, వనపర్తి పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఆర్డీఓ

**బిజినేపల్లి, మార్చి 23 ప్రభాతవార్త :** కారుకొండ ప్రాథమికోన్నత పాఠశాలను ఆర్డీఓ సురేష్, తహసిల్దార్ శ్రీరాములు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల భోధన విధానం మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అమలు చేయాలని సూచించారు. విద్యతో పాటు చిత్రలేఖనం, క్రీడలు ఇతరత్రా విద్యా ప్రమాణాలు పెంచే ప్రయత్నం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్డీఓ సురేష్

# విష జ్వరాలపై నివారణ చర్యలు

**ప్రత్యేక వైద్య శిబిరాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్**

**కొత్తకోట, మార్చి 23, ప్రభాతవార్త:** మదనపూర్ మండలం దంతనూర్ గ్రామంలో ప్రబలిన విష జ్వరాలను నివారించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ ఆదేశించారు. గత కొన్ని రోజులుగా దంతనూర్ గ్రామ ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నందున శనివారం ఉదయం కలెక్టర్ వెబ్ ఎక్స్ మీటింగ్ నిర్వహించి జిల్లా వైద్య శాఖ, రెవెన్యూ శాఖలకు పలు ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ను దంతనూర్ గ్రామాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. మెడికల్ క్యాంపు నిర్వహించి క్యాంపులో అవసరమైన వైద్య సిబ్బంది 24 గంటల వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. అవసరమైతే మరింత మంది వైద్య సిబ్బందిని పంపించే విధంగా చూడాలని సూచించారు. ఇంటింటికి తిరిగి రోగుల నుండి రక్త నమూనాలు సేకరించి టి హబ్ ల్యాబ్ కు పంపించాలని ఆదేశించారు. గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలని పంచాయతీరాజ్ అధికారినిఆదేశించారు. ఇళ్లపైన టైర్లు, పలిగిన కుండలు, కొబ్బరి చిప్పల్లో నిలువ నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక గ్రామ సభ నిర్వహించి ప్రజలకు పారిశుద్ధ్యం, తాగునీరు కాచి తాగటం వంటి ముందస్తు చర్యల పై అవగాహన కల్పించాలని ఆదేశించారు.



వైద్య శిబిరంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ దంతనూర్ వెళ్లి వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులతో మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యం కొరకు డాక్టర్లతో మాట్లాడి తదుపరి చర్యలపై కలెక్టర్ కు నివేదిక సమర్పించారు. మార్చి 13 వ తేదీన గ్రామంలో కొందరికీ జ్వరాలు రావడంతో వైద్య శాఖ ద్వారా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, రోగుల నుండి రక్త నమూనా సేకరించి ల్యాబ్ కు పంపించి నివేదిక తెప్పించుకోవడం జరిగిందన్నారు. మలేరియా, టైఫాయిడ్ లక్షణాలు ఉన్నట్లు నివేదిక వచ్చిందన్నారు. తాగు నీటిని సైతం పరీక్షలు చేయించడం జరిగిందని రిపోర్టు సాధారణం వచ్చినట్లు నివేదికలో ఇచ్చారు.

# గర్భిణీలు పోషకాహార పదార్థాలు తీసుకోవాలి

**జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి**

**ఇటిక్యాల, మార్చి 23 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం గల ఆహార పదార్థాలను తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి మహిళలకు వివరించారు. శనివారం మండల పరిధిలోని కొండపేట గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో పోషణపక్షం కార్యక్రమం ఎర్రవల్లి మండల సెక్టార్ పరిధిలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి హాజరయ్యారు. ఈసందర్భంగా పోషణపక్షం కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి గర్భిణీలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అలాగే ఇటిక్యాల మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో అంగన్‌వాడి టీచర్ల ఆధ్వర్యంలో



అంగన్‌వాడీ చిన్నారులకు కొత్త పేట్లను పంపిణీ చేస్తున్న అధికారులు



గర్భిణీలకు పోషకాహారం విలువగల వస్తువులను పంపిణీ చేసిన అంగన్‌వాడి టీచర్లు

పోషణపక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని అలాగే కూరగాయలు, ఆకుకూరలు కూడా సమృద్ధిగా తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని మహిళలకు వివరించారు. అదేవిధంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఇదే సందర్భంగా కొండపేట అంగన్‌వాడి కేంద్రానికి గద్వాలకు చెందిన రాజశేఖర్ టివి, కొండపేట గ్రామానికి చెందిన కె. నర్సింహులు కూలర్, అంతేకాక అంగన్‌వాడి టీచర్ భువనేశ్వరి, తనభర్త బీచుపల్లి జ్ఞాపకార్థం అంగన్‌వాడి కేంద్రానికి ప్లేట్లు, గ్లాసులు బహుమతిగా వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి సుజాత, సూపర్‌వైజర్లు సంధ్య, పరమేశ్వరి, మండలంలోని అంగన్‌వాడి కేంద్రాల టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు మేలుచేస్తున్న 'యెన్నం' ఆలోచన

**- ప్రభుత్వ పాఠశాలలకు కొనసాగుతున్న పుస్తకాల పంపిణీ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 23, ప్రభాతవార్త:** తనను కలువడానికి వచ్చిన వ్యక్తులు, ఇతర నాయకులు, ఎవరైనా సరే బొకేలు, శాలువాలు, ఇతర వస్తువులు ఏమీ తీసుకురావొద్దని పుస్తకాలు, పెన్నులు తీసు కురావాలని ప్రకటించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాటకు కట్టుబడి అందరి పెన్నులు పుస్తకాలు అందిస్తూ వస్తున్నారు. ఈక్రమంలో ఇప్పటికే పలుమార్లు క్యాంప్ కార్యాలయంలో జమ చేసిన పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు, పేద విద్యా ర్థులు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా శనివారం మహబూబ్ నగర్‌లోని షాషాబ్ గుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పాత దవాఖాన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తమ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కొన్ని నోటు పుస్తకాలు కొనుగోలు చేయడవ వీలేకాదని, కానీ ఎమ్మెల్యే సార్ వల్ల తమకెంతో మేలు జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, మహబూబ్‌నగర్‌కు మంచి పేరుతీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయం సిబ్బంది అనిల్, భరత్, అమర్‌నాథ్‌రెడ్డి, రాజశేఖర్, కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకుడు జమీర్ పాల్గొన్నారు.





పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ సిబ్బంది

# భక్తి శ్రద్ధలతో సత్యనారాయణస్వామి వ్రతాలు

**బిజినేపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:** పాలెం శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం హరినామ స్మరణ సత్య నారాయణస్వామి వ్రతాలునిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు దంప తులతో సామూహికంగా వ్రతాలు చేశారని ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు తెలిపారు. ఫాల్గుణ మాసం విష్ణుమూర్తి స్వామివారికి ప్రీతికరమని, ఈ మాసలో పూజించిన, సేవించిన విశేష ఫలితం ఉంటుందని అన్నారు. భక్తులు సత్యనారాయణస్వామి వ్రతకల్పం విన్న భక్తులకు, తీర్థ ప్రసాదాలు స్వీకరించిన వారికి ఫలితం దక్కు తుందన్నారు. భక్తులకు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయని స్వామి వారికి ముడుపులు చెల్లిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అర్చకులు బాబయ్య, జగదీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

## ఘనంగా భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల వర్ధంతి



**చిన్నంబావి, మార్చి 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మియాపూర్ గ్రామం, మండల కేంద్రంలో మహనీయుల వర్ధంతి సభ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభలకు డివైఎఫ్ఐ మండల కన్వీనర్ ఎం. వెంకటేష్ అధ్యక్షత వహించడం జరిగింది. భారత స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించినటువంటి భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌లను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం పైశాచికంగా, నిరంకుశంగా 1931 మార్చి 23వ తేదీన ముగ్గురి స్వతంత్ర సమరయోధులను ఉరితీయడం జరిగిందని నాడు వారు భారతదేశానికి స్వాతంత్రం కావాలని, ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ఉరి కొయ్యలు ఎక్కి ఉయ్యాలలూగుతామని తెలిసిన కూడా ప్రాణత్యాగం చేసి భారతదేశానికి స్వాతంత్రం రావడానికి బాటలు వేసిన మహీవారులు అమరవీరులు భగత్‌సింగ్, రాజుగురు సుఖదేవ్‌లు అన్నారు. కార్యక్రమంలో జల్లి బాలస్వామి, కటిక శ్రీనివాసులు, కూరగాయల నారాయణ, సందురాముడు, శ్రీను, డివైఎఫ్ఐ మండల నాయకులు సింగరాజుల రాముడు, మేకల వెంకటయ్య, పెంటయ్య, వెంకటస్వామి, మహేశ్వరి, చిట్టెమ్మ, బాలమ్మ, తిరుపతమ్మ, నీలమ్మ పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**బిజినేపల్లి, మార్చి 23 ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాల కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు శనివారం తహసిల్దార్ శ్రీరాములు చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణలక్ష్మి లబ్దిదారుల కుటుంబాలకు మండలంలో 160 చెక్కులు మంజూరు అయినట్లు తహసిల్దార్ తెలిపారు. కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు సమాచారం ఇచ్చి చెక్కులను అందించారు.

## మల్లురవిని కలిసిన గిరిజన నాయకులు

**బిజినేపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డా. మల్లురవిని బిజినేపల్లి గిరిజన నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసి వచ్చే ఎన్నికల్లో గిరిజనుల తరపున అత్యధిక మెజార్టీ తెచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆదివాసి గిరిజన జనరల్ సెక్రెటరీ వాల్యానాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందునాయక్, రాంచందర్, చందులాల్, పాండు, బాలు, కృష్ణాశంకర్, పుల్యానాయక్ పాల్గొన్నారు.





## ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌పై ఓ కన్నేయండి

- **పల్లెల్లోకి పాకిన ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ మహమ్మారి**
- **చిన్న పెద్ద తేడా లేకుండా బెట్టింగులకు పాల్పడుతున్న వైనం**
- **వినోదం మాటున విషాదం**
- **పోలీసు యంత్రాంగం నిఘా ఉంచాలి**

**అలంపూర్ మార్చి 23 ప్రభాతవార్త :** ఐపీఎల్ క్రికెట్ యువతలో ఉత్సాహాన్ని నింపుతుంది. ఒక వైపు వేసవిలో ఆహ్లాదాన్ని పంచుతున్న మరోవైపు బెట్టింగ్‌తో విషాదాన్ని నింపుతుంది. ఒకప్పుడు క్రికెట్ బెట్టింగులు పెద్ద పెద్ద నగరాలకు పట్టణాలకు పరిమితమైయ్యేవి కానీ నేడు ఐపీఎల్ క్రికెట్ పుణ్యమా అని ఇప్పుడు ఆ బెట్టింగ్ భూతం మహమ్మారిలా పల్లెల్లోకి కూడా విస్తరించింది దీంతో చిన్న పెద్ద తేడా లేకుండా అందరు ఐపీఎల్ క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్నారు. వేలకు అప్పులు చేసి మరి బెట్టింగ్‌లు ఆడుతున్నారు. స్కూల్ కంపౌండ్లు, బస్ స్టాండ్ చుట్టూ ఉన్న హోటల్లు, కిరాణం షాపులు, బెట్టింగ్ కేంద్రాలకు అడ్డాగా మారుతున్నాయి. మ్యాచ్ ప్రారంభం అయ్యే సమయానికి యువకులు బెట్టింగ్ అడ్డాలకు చేరుకుని పెద్ద ఎత్తున డబ్బులను బెట్టింగ్‌లో పెడుతున్నారు. ఈ బెట్టింగ్ మాయలో పడి యువకులు అప్పులు చేసి మరి పెడుతున్నారు. ఆటను వినోద కోణంలో ఆస్వాదించాలి కానీ నేటి యువత బెట్టింగ్‌లో అప్పులుచేసి వేలకు వేలు పోగొట్టుకుని ఆ అప్పుల ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతూ విలువైన ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు నిత్యం ఎక్కడో ఒక చోట మనం చూస్తున్నాం నియోజకవర్గంలో అలంపూర్, ఉండవల్లి, మానవపాడు, వడ్డేపల్లి, ఇటిక్యాల రాజోలి, అయిజ మండల కేంద్రాల్లో పాటు గ్రామాల్లో కూడా ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ మాఫియా లక్షల్లో పెద్ద ఎత్తున నడుస్తోంది. దీనిపై పోలీసు యంత్రాంగం నిఘా ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటే తద్వారా కాస్తా అయిన ఈ ఐపీఎల్ క్రికెట్ బెట్టింగులను అరికట్టేందుకు వీలు ఉంటుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**పిల్లల కదలికపై తల్లిదండ్రులు శ్రద్ధ ఉంచాలి...**

పిల్లలపై తల్లిదండ్రులకు బాధ్యత ఉండాలి చిన్న పిల్లలే కదా అని వాళ్ళను నిర్లక్ష్యం చేస్తే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అప్పుడప్పుడు వారి ప్రవర్తన శైలిని గమనిస్తూ ఓ కన్నేసి ఉంచాలి చక్కగా చదువుకునే వయస్సులో ఈ ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ మాయలో పడి సమయాన్ని, డబ్బును వృధాగా పోగొట్టుకున్నారు. చిన్నప్పటి నుంచే ఇలాంటి చెడు అలవాట్లను తల్లిదండ్రులు నిర్మూలించాలి.

## భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం

**భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ**




**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి23 ప్రభాతవార్త :** స్వాతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకెళ్లాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, బిజెపి మహబూబ్‌నగర్ అభ్యర్థి డికె అరుణ పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 90వ వర్ధంతి సందర్భంగా శనివారం మహబూబ్‌నగర్‌లో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర సంగ్రామంలో భగత్‌సింగ్ పోరాట పటిమను స్మరించుకున్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు కిరణ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ షాబాద్ ఎంపిటిసి, సర్పంచ్



**ఇటిక్యాల, మార్చి 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని షాబాద్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపిటిసి తిరుపతిరెడ్డి, అదే గ్రామానికి చెందిన అలంపూర్ మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మన్ రవికుమార్, గ్రామ సర్పంచ్ రాజమ్మ కుమారుడు పరమేష్‌గౌడ్ శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, సమక్షంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా వేసి పార్టీలోకి ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా త్వరలో జరిగే ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురి గెలుపుకోసం కష్టపడి పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ వారికిసూచించారు. కార్యక్రమంలోఅలంపూర్ సీనియర్ నాయకులు ఇస్మాయిల్, కోనేరు మాజీ ఉపసర్పంచ్ నరసింహానాయుడు ఉన్నారు.

## జిల్లా గణిత ఫోరం అధ్యక్షుడిగా డి. శ్రీకాంత్



మాట్లాడుతున్న జిల్లా గణిత ఫోరం అధ్యక్షుడిగా డి. శ్రీకాంత్

**కొల్లాపూర్, మార్చి 23 ప్రభాతవార్త :** కొల్లాపూర్ పట్టణం గాంధీ హైస్కూల్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న డి. శ్రీకాంత్‌ను అచ్చంపేటలో నిర్వహించిన జిల్లాస్థాయి గణితఫోరం ఎగ్జిక్యూటివ్ సమావేశంలో జిల్లా గణితఫోరం కార్యదర్శి డి. శ్రీకాంత్‌ను గణితశాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గణితఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం అధ్యక్షులు కందికొండ శ్రీనివాస్‌కు ఈసందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనను ఆశీర్వదించి, అభిమానించి, నాగర్‌కర్నూల్ జిల్లా గణితఫోరం జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కావడానికి సహకరించిన గణిత ఉపాధ్యాయ మిత్రులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.